# Namaste Telangana

## టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్లో అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ల ప్రశ్నాపత్రం 'కీ'

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పశుసంవర్ధకశాఖలోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ఆదివారం నిర్వహించిన పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం ప్రాథమిక 'కీ'ని వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) తెలిపింది. ఈ 'కీ'పై అభ్యంతరాలుంటే ఈనెల 27 నుంచి 29వతేదీలోగా తెలియజేయాలని, అనంతరం వచ్చిన అభ్యంతరాలను స్వీకరించబోమని కమిషన్ కార్యదర్శి పార్వతీ సుబ్రమణియన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 276 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షకు,419 మంది అభ్యర్థులే హాజరయ్యారు.